క్లుప్తంగా

పర్ణశాలలో నవమి ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

దుమ్ముగూడెం: పర్ణశాలలో జరిగే శ్రీ రామనవమి కల్యాణానికి సంబంధించి ఆలయంలో జరుగుతున్న పనులను తహసీల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. కల్యాణానికి చేపట్టిన ఏర్పాట్లను ఆలయ ఇన్‌చార్జ్ అనిల్‌కుమార్ తహసీల్దార్‌కు వివరించారు. ఏప్రిల్ 2 నాటికి తాత్కాలిక పనులు క్లాత్ పందిళ్లు, ఆలయ మార్గం, స్వామివారు వెళ్లే మార్గం మొత్తం కూడా పూర్తి చేయనున్నట్టు తెలిపారు. 5వ తేదీ నాటికి కల్యాణమండపం పూల అలంకరణ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రేణుకారెడ్డి

దుమ్ముగూడెం: పర్ణశాల పీహెచ్‌సీ పరిధిలోని పులిగుండాల గ్రామంలో డాక్టర్ రేణుకారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో గర్భిణులు, జ్వరంతో బాధపడుతున్నవారికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ క్యాంపులో వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, సావిత్రి, ఆశా మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న భవనం కూలడంతో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని న్యాయం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బాధిత కుటుంబాలను ఆయన శుక్రవారం పరామర్శించి బాధితులకు అండగా ఉంటానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భవన నిర్మాణం చేయొద్దని గతంలో పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చినా ఆగకుండా నిర్మాణం జరగడానికి కారణమైన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి రాంప్రసాద్, బోడెబోయిన బుచ్చయ్య, పోచం నరసింహారావు, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కోటగిరి ప్రమోద్ కుమార్, కొల్లం జయ, ప్రేమ కుమార్, రామకృష్ణ, డానియల్ ప్రదీప్, గుంజ ఏడుకొండలు, బద్ది బాబి, పృథ్వీ, నాగేశ్వరరావు, ప్రకాష్, మోహన్‌రావు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన



రైస్‌మిల్లులో విద్యార్థులు, ఉపాధ్యాయులు

అన్నపురెడ్డిపల్లి (చండ్రుగొండ) : మండలంలోని ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రైస్‌మిల్లులో శుక్రవారం క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. స్థానిక రైస్‌మిల్లులో ధాన్యం పొట్టు తొలచడం, నూకలు, తవ్వుడు వచ్చే విధానం బియ్యం తయారయ్యే ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఉండేటి ఆనంద్‌కుమార్, యజమాని రామకృష్ణ, ఉపాధ్యాయులు సునందరెడ్డి, శాంతకుమారి, సరిత, ప్రమీలరాణి, జయరాం తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్‌విందు

మణుగూరు టౌన్: ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ ఆధ్వర్యంలో బాంబే కాలనీ మసీద్ వద్ద ముస్లింలకు శుక్రవారం ఇఫ్తార్‌విందు అందించారు. ఇజ్రాయెల్, రామాచారి మస్తాన్, సేనా, వినయ్‌కుమార్, ముకేశ్ కుమార్, దుర్గా ప్రసాద్, రాము, రమేష్, వినోద్, నరేశ్, కల్యాణ్ కుమార్, రాజేశ్, కోన వెంకటేష్, రేవన్, నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, ఏనిక ప్రసాద్, హబీబ్ ఉన్నారు.

పరామర్శ

అశ్వారావుపేటరూరల్: మండలంలోని పండువారిగూడెం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు మడకం గోవిందు సోదరుడు కన్నయ్య మృతిచెందగా గురువారం పలువురు అతని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి మడకం ప్రసాద్, నాయకులు చిరంజీవి, మడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఏ ఒక్కటీ పూర్తి కాలేదు..

17 నెలలు దాటినా దరిచేరని వంతెనలు

- వానాకాలానికీ పూర్తి కావడం కష్టమే?
- వరదల భయంతో స్థానికుల్లో ఆందోళన

ములకలపల్లి: వంతెనల నిర్మాణంతో వారి కష్టాలు గట్టెక్కుతాయని ఆశపడ్డ ప్రజలకు నిరాశే ఎదురైంది. ములకలపల్లి మండల పరిధిలో మూడు వాగులపై హై లెవల్ వంతెన నిర్మాణాలు మొదలుపెట్టి 17 నెలలు దాటినా ఏ ఒక్కటీ పూర్తి కాలేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణాలకు సుమారు రూ.15 కోట్లు మంజూరుకాగా అప్పటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. వెంటనే ఆయా వాగులపై ఉన్న చప్టాలను తొలగించారు. డైవర్షన్ రోడ్డు వేసి, పనులు మొదలుపెట్టి 17 నెలలు దాటినా నేటికీ ఒక్క వంతెన పూర్తి కాలేదు. వంతెనల సమీపంలోని విద్యుత్ లైన్లు, స్తంభాల షిఫ్టింగ్‌లో జాప్యం వల్లే పనులు ఆలస్యమవుతున్నట్లు సమాచారం. గత వర్షాకాలంలో పలుమార్లు డైవర్షన్ రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు నానా అవస్థలు పడ్డ గిరిజనం ఈ ఏడాది అదే దుస్థితి కొనసాగుతుందేమేనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పనులు వేగవంతం చేసి వర్షాకాలం నాటికి వంతెనలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

స్లాబ్‌కు చేరిన నిర్మాణం..



ఒక్క ఖానా స్లాబ్ నిర్మాణమే పూర్తయిన ముత్యాలంపాడు హైలెవల్ బ్రిడ్జి (ఇన్‌సెట్) గత వర్షాకాలంలో కర్ర సాయంతో వాగు దాటుతున్న మహిళ (ఫైల్)

ముత్యాలంపాడు శివారులోని పాలవాగుపై వంతెన నిర్మాణానికి 5.25 కోట్ల నిధులురాగా, పనులు చేపట్టారు. తాత్కాలికంగా డైవర్షన్ రోడ్డు వేయగా. భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. పలుమార్లు అదే పరిస్థితి ఏర్పడగా, ముత్యాలంపాడు. రాచన్నగూడెం జీపీ కేంద్రాలతోపాటు. పది గిరిజన గ్రామాలు జలదిగ్బంధనంలోనే గడిపాయి. ఆస్పత్రికి కూడా బయటికి వచ్చే అవకాశంలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎలాగోలా ఈ ఏడాదైనా వంతెన పూర్తవుతుందని భావించిన ప్రజలకు పనుల్లో పురోగతి కానరావడం లేదు. ఐదు ఖానాలకు స్లాబ్ వేయాల్సి ఉండగా, ఒక్క ఖానాకు మాత్రమే స్లాబ్ వేశారు. ఇంకా నాలుగు ఖానాలకు స్లాబ్ వేయాల్సి ఉంది.

పనుల్లో కనిపించని పురోగతి..

ములకలపల్లి – తాళ్లపాయ మధ్యగల పాములేరు వాగుపై హైలెవల్ వంతెనకు సుమారు రూ.6 కోట్లు మంజూరుకాగా పనులు ఆరంభించినా, నత్తనడకన సాగడంతో ఎలాంటి పురోగతి రావడంలేదు. ర్యాఫ్ట్ పనులు మాత్రమే పూర్తికాగా, భూమట్టంలోనే నిర్మాణం ఆగిపోయింది. డైవర్షన్ రోడ్డు వేసినా, వర్షాలకు పలుమార్లు రోడ్డు కొట్టుకుపోయింది. వానొస్తే చాలు తాళ్లపాయ జీపీతోపాటు మరో ఐదు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయేవి. దీంతో ఆగ్రహించిన స్థానికులు ములకలపల్లిలో రాస్తారోకో చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో హుటాహుటిన ఐరన్ పాత్‌వే వేసి పాదచారులకు, బైకులకు రాకపోకలు పునరుద్ధరించారు.



ర్యాఫ్ట్ నిర్మాణం పూర్తయిన ములకలపల్లి వంతెన

వెక్కిరిస్తున్న శిలాఫలకం..



ఏర్పాటుచేసిన శిలాఫలకం

కుమ్మరిపాడు వద్ద పాములేరువాగుపై వంతెన నిర్మాణానికి రూ. 4.63 కోట్లు మంజూరు కాగా, శంకుస్థాపన చేశారు. ఐతే నేటికీ పనులు ప్రారంభించలేదు. దీంతో ఇక్కడి శిలాఫలకం వెక్కిరిస్తున్నట్లుగా ఉంది. ఈ వాగులై లోలెవల్ చప్టా దాటుతూ జూలై 26, 2023న వరి నాటుకు వెళ్లి వస్తున్న తల్లీకూతుర్లు కుంజా సీత, కుర్సం జ్యోతి ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయారు. కూతురు జ్యోతి బయటపడగా, సీత మృతదేహం మూడు రోజుల అనంతరం సమీపంలోని వాగులో లభ్యమైంది. ఇంతటి దుర్ఘటన జరిగినా నేటికీ ఈ వంతెన నిర్మాణం ఆరంభించకపోవడం గమనార్హం.

అధికారులు దృష్టి సారించాలి



నూతన బ్రిడ్జి పేరిట పాత మినీ బ్రిడ్జిని కూల్చి వేశారు. డైవర్షన్ రోడ్డు వేసినా, వర్షాలకు కొట్లుకుపోతోంది. వానాకాలం వస్తోందంటే భయం వేస్తోంది. ఇనుప వంతెన ఉన్నా, కార్లు. ఆటోలకు అవకాశం లేకుండా పోయింది. వంతెనల నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలి.

– గద్దం రమణబాబు, తాళ్లపాయ

త్వరితగతిన పూర్తి చేస్తాం



వంతెనల వద్ద విద్యుత్ లైన్ల మార్పు, ఇతర సమస్యల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగింది. ముత్యాలంపాడు, ములకలపల్లి శివారు వంతెనలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు ఇప్పటికే మెటీరియల్ ఏర్పాటు చేసుకున్నాం. వర్షాకాలంలోగా కచ్చితంగా పూర్తి చేస్తాం.

– సుబ్బరాజు, ఏఈ, ఐటీడీఏ

వక్ఫ్ భూముల పరిరక్షణకు ఉద్యమించాలి



మణుగూరు రూరల్: నిరసన తెలుపుతున్న ముస్లింలు



అశ్వాపురంలో..

మణుగూరు రూరల్: వక్ఫ్ భూములను ధ్వంసం చేస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సివిల్ కోడ్ –2024 ప్రకటనను వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ముస్లీం పర్సనల్ లా బోర్డ్ పిలుపు మేరకు మండలంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ భూముల పరిరక్షణ కోసం ముస్లీం సమాజం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మిల్లత్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ.యూసఫ్‌షరీఫ్, అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, కార్యదర్శి సిరాజ్, గౌరవ అధ్యక్షుడు ముస్తఫా, నూరుద్దీన్, హబీబ్, అమీనుద్దీన్, రహీమ్, జమీల్ అహ్మద్, ఉమర్ సాహెబ్, బాబుమియా, మెహబూబ్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: వక్ఫ్‌బోర్డులపై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ జామా మసీదులో ముస్లింలు నమాజ్ అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ గంజిషాహిద్, ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్కే.ఖదీర్, ప్రధాన కార్యదర్శి ఎండీ.రఫీఖాన్, ఎండీ.అమర్, జామా మసీదు, ముస్లీం మైనార్టీ మండల కమిటీ సభ్యులు ఉన్నారు.



ములకలపల్లిలో..

ములకలపల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మండలంలోని జగన్నాథపురం మసీదులో చేతులకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఉస్మాన్‌ఖాన్ అబ్దుల్, జబ్బార్, జమీర్, షబ్బీర్, వాజిద్, యాకూబ్, బాజీబాబా, మౌలానా, ఖన్నా, జమాల్, జానీ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు అరికట్టాలి



అశ్వారావుపేట: ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు



బూర్గంపాడులో..

బూర్గంపాడు: దేశవ్యాప్తంగా క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఆల్ పాస్టర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. బూర్గంపాడు ప్రధాన కూడలి నుంచి పోలీస్‌స్టేషన్ వరకు శాంతిర్యాలీ నిర్వహించారు. ఫాస్టర్ ప్రవీణ్ మృతికి కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెండి భాస్కర్, శ్రీను, తాటి మహేష్, పెద్దారావు, ఆశీర్వాదం, జాన్సన్, జాన్ మార్క్, పాల్ అభిషేక్, ప్రసన్నకుమార్, ఆదినారాయణ, నవీన్, ఆమోస్, వేణుకుమార్, విశ్వాసరావు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: పాస్టర్ పగడాల మృతిపై మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రం, పాస్టర్లు దేవదాసు, ప్రభుదాసు, ప్రకాశరావు, జాన్సన్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

మునగ సాగుతో ఆదాయం

మణుగూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని చినరావిగూడెం, కమలాపురం గ్రామాల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కోమరం లక్ష్మణరావు రైతులకు మునగ సాగుపై అవగాహన శుక్రవారం కల్పించారు. ఈ సందర్భంగా కుంటలు తవ్వి నీటి సంరక్షణ చేయాలని, మునగ పంట సాగుతో ఆదాయం పొందాలన్నారు. రైతులు మడకం సీతారాములు, మునిగెల భిక్షం తదితరులు ఉన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



లబ్ధిదారుడితో మాట్లాడుతున్న శంకర్

ములకలపల్లి: మండలపరిధిలోని చాపరాలపల్లి జీపీలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను హౌసింగ్ పీడీ ఈ.శంకర్ శుక్రవారం పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా జీపీలో 65 మంది లబ్ధిదారులకు ఇళ్లు మంజూరుకాగా నిర్మాణాలను శుక్రవారం హౌసింగ్ పీడీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రాము, జీపీ సెక్రటరీ కృష్ణకాంత్ ఉన్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక



ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు

దమ్మపేట: మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలోగల శ్రీ ఏకులపోతమ్మ తల్లి ఆలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా దొడ్డా నరేష్‌తోపాటు పలువురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం హుండీ వేలం పాటను నిర్వహించగా, కమిటీ చైర్మన్ రూ.3 లక్షల16 వేల116 రూపాయలకు పాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, చైర్మన్‌గా అవకాశం కల్పించడం పట్ల భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రయాణికులు ఆర్టీసీని ఆదరించాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



బస్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భద్రాచలంటౌన్: ప్రయాణికులకు ఆర్టీసీ ప్రవేశపెడుతున్న పథకలను సద్వినియోగం చేసుకుని, ఆర్టీసీని ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలం నుంచి లక్ష్మీనగరం వరకు కొత్త బస్సు సర్వీస్‌ను జెండా ఊపి ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన మారుమూల ప్రాంత ప్రజలకు ప్రతీరోజు బస్సు సౌకర్యం అందుబాటులో ఉన్నందున వినియోగించుకోవాలన్నారు. భద్రాచలం డీఎం తిరుపతి మాట్లాడుతూ.. ఈ బస్సు ఉదయం 6 గంటలకు భద్రాచలం నుంచి బయలుదేరి పాలిటెక్నిక్ కళాశాల రూట్‌లో తునికిచెరువు, చీపురుపల్లి, మారాయిగూడెం, ఆర్లగూడెం, మహాదేవపురం మీదుగా లక్ష్మీనగరం చేరుకుటుందని అక్కడ ఉదయం 8 గంటలకు తిరిగి భద్రాచలానికి బయలు దేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ గౌతమీ, ప్రసాద్, సురేష్, వెంకట్ రెడ్డి, రత్నం రమాకాంత్ నాయుడు, భోగాల శ్రీనివాస్‌రెడ్డి, చింతాని చిట్టిబాబు, లకావత్ వెంకటేశ్వరరావు, ఎండి.నవాబ్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ..

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పంపిణీ చేశారు. నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, నవాబు తదితరులు ఉన్నారు.

సంత వేలం పాటలో గలాట



అధికారులు, గ్రామస్తుల నడుమ వాగ్వాదం

బూర్గంపాడు: మండలంలోని మోరంపల్లిబంజరలో గ్రామపంచాయతీ ఆధ్వర్యాన నిర్వహించే వారపు సంత వేలం పాట శుక్రవారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. డీఎల్‌పీఓ సుధీర్ కుమార్ ఆధ్వర్యాన వేలం మొదలుపెట్టగా, పశువులు, కూరగాయల సంతలతో పాటు బందెలదొడ్డి నిర్వహణకు వేర్వేరుగా వేలం నిర్వహిస్తున్నామని ప్రకటించారు. అయితే, గ్రామస్తులు మాత్రం పశువులు, కూరగాయల సంతను వేర్వేరుగా కాకు కలిపి నిర్వహించాలని పట్టుబట్టారు. దీనికి అధికారులు నిరాకరించడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈక్రమాన గంట సేపు వాయిదా వేసి గ్రామస్తులతో చర్చించాక గతంలో మాదిరిగానే నిర్వమించేందుకు అంగీకరించారు. ఈమేరకు మధ్యాహ్నం వేలం ప్రారంభించగా, ప్రభుత్వం నిర్ణయించిన రూ.35లక్షలకు డిపాజిట్లు చెల్లించిన ఆరుగురిలో ఎవరూ పాడకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు డీఎల్‌పీఓ ప్రకటించారు. ఎంపీఓ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

గుండాల సంత వేలం రూ.1.20 లక్షలు

గుండాల: మండల కేంద్రంలోని వారాంతపు సంత వేలం పాటను శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గాయిగూడెం గ్రామానికి చెందిన ఈసం ఎర్రయ్య వేలంలో రూ.1,20,000 వేలకు దక్కించుకున్నాడు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.18 వేలు అదనంగా పెరిగింది. ఈ పాటలో తహసీల్దార్ ఇమ్మానుయేల్, ఎంపీఓ శ్యామ్ సుందర్, కారోబార్ నాగరాజు, అనీల్ పాల్గొన్నారు.

రహదారి మరమ్మతుకు చర్యలు

సాక్షి ఎఫెక్ట్..

బూర్గంపాడు: బూర్గంపాడు–సారపాక ఆర్‌అండ్‌బీ రహదారి మరమ్మతులకు అధికారులు చర్యలు చేపట్టారు. శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన 'ఈ దారి బాగుపడేనా..?' కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. ఈ మేరకు రోడ్డుపై గోతులలో కంకర వేసి తారు పోస్తున్నారు. ఇదిలా ఉండగా పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



పనులు చేస్తున్న కూలీలు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



బూర్గంపాడు: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



పినపాకలో..

బూర్గంపాడు: ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ, ఎస్‌ఎల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, డీఏ, పీఆర్‌సీ ప్రకటించాలని పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రామ్‌నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర మహిళా కార్యదర్శి కే.పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబురావు, వై.ప్రకాశ్, ఈశ్వర్, రామారావు, పద్మజ, రమేష్, కిషన్‌రావు, వీరేశం, శంకర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పినపాక: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, పెన్షన్లు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ అద్దంకి నరేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్య చూపాలని, జీపీఎఫ్ లోన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ రియింబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు శ్రీకాంత్, అలీపాషా పాల్గొన్నారు.

పాఠశాలలో ముందస్తు రంజాన్ వేడుకలు

మణుగూరు రూరల్: మండలంలోని బొంబాయి కాలనీలో ఉన్న ఎక్స్‌లెంట్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం ముందస్తు రంజాన్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లీం మత పెద్ద మౌల్సాబ్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు పలు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భానుఖాన్, కరస్పాండెంట్ జెఎం ఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రార్థనలు నిర్వహిస్తున్న చిన్నారులు, పెద్దలు

మావుళ్లమ్మగా ముత్యాలమ్మ..

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీ మావుళ్లమ్మ అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మవారికి కుంకుమార్చన, చండీ పారాయణ, అర్చనలు, నీరాజన మంత్రపుష్పం, కుంకుమ పూజలు చేశారు. ఈ మేరకు ఆలయం వద్ద జరుగుతున్న తిరునాళ్ల రెండో రోజుకు చేరగా, దేవదాయ శాఖ ఆధ్వర్యంలో భక్త చింతామణి నాటకం ప్రదర్శించారు.

